## ప్రతి ఆయుధానికి ఎంతో శక్తి ఉంటుంది

**ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్**

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 24 :ప్రతి ఆయుధానికి ఎంతో శక్తి ఉంటుందని ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ అన్నారు. సోమవారం విజయ దశమి పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో కుటుంబ సమేతంగా ఆయుధ పూజను నిర్వహించారు. ఎస్పీ జమ్మి చెట్టుకు, పోలీసు వాహనాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా పోలీసులు, ప్రజలకు విజయ దశమి ఉత్సవం విజయాలను కలిగించాలని కోరారు. పోలీస్‌శాఖ గౌరవం మరింత పెరిగేలా ప్రతి పోలీస్ పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషన్ ఎస్పీ చెన్నయ్య, డీఎస్పీ సత్యనారాయణ, సీఐలు, ఎస్ఐ తదితరులు పాల్గొన్నారు.

## 30 క్వింటాళ్ల నల్లబెల్లం పట్టివేత

**రూ. 6.70 లక్షల విలువైన బెల్లం, పటిక, వాహనం సీజ్**

**ఒకరిపై కేసు నమోదు**

నెల్లికుదురు, అక్టోబర్ 24 : 30 క్వింటాళ్ల నల్లబెల్లం, 2 క్వింటాళ్ల పటికను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై క్రాంతికిరణ్ కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లాకు చెందిన కొండ అవినాశ్ చిత్తూరు నుంచి ఓ వాహనంలో 60 బస్తాల్లో 30 క్వింటాళ్ల నల్లబెల్లం, 4 బస్తాల్లో 2 క్వింటాళ్ల పటికను నెల్లికుదురు మండలానికి తరలిస్తున్నాడు. మంగళవారం కాచికల్ బస్‌స్టేజ్ ఉన్న పోలీసులకు వాహనం అనుమానాస్పదంగా కనిపించడంతో ఆపి తనిఖీ చేశారు. రూ. 3లక్షల విలువైన 30 క్వింటాళ్ల నల్లబెల్లం, రూ. 20 వేల విలువైన పటికతోపాటు రూ.3.50 లక్షల విలువ చేసే వాహనాన్ని స్వాధీనం చేసుకొన్నారు. అక్రమంగా బెల్లాన్ని తరలిస్తున్న అవినాశ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాలి

**తొర్రూరులో జమ్మిపూజలో**
**మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**



తొర్రూరులో మాట్లాడుతున్న మంత్రి దయాకర్‌రావు

తొర్రూరు, అక్టోబర్ 24 : తొర్రూరు మున్సిపల్ కేంద్రంలోని అన్నారం రోడ్డు శక్తి స్థల్ వద్ద ఉత్సవ్ కల్చరల్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు, యతిరాజరావు పార్క్ ఆవరణలో ఉషోదయ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మాడుగుల రోహిత్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి దసరా వేడుకలు అంబరాన్నంటాయి. తారాజువ్వల వెలుగులు, కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నయి. రెండు చోట్ల జరిగిన వేడుకల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, యతిరాజారావు పార్క్ లో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర ఆరోగ్య శ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ సుధాకర్‌రావు హాజరయ్యారు. ఆయా కార్యక్రమాల్లో మంత్రి మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నాడు సమాజ పరిరక్షణ, లోకకల్యాణం కోసం శ్రీరాముడు రావణా సురుడిని వధించినట్లు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సూచికగా ఏటా దసరా వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. ఆధునిక సమాజంలో ప్రజలు చెడు మార్గం వైపు వెళ్లకుండా, చెడ్డవాళ్లను ఆదరించకుండా మంచి మార్గంలో పయణించాలని కోరారు. తొర్రూరు పట్టణాన్ని అన్నిరంగాల్లో ముందుంచడం కోసం నిరంతరం పనిచేస్తున్నట్లు తెలిపారు. గతంలో తొర్రూరు.. ప్రస్తుతం పట్టణానికి ఎంతో వ్యత్యాసం ఉందన్నారు. వేల కోట్ల రూపాయలతో పట్టణాన్ని అభివృద్ధి చేశామన్నారు. ఎలక్షన్ కోడ్‌తో పనుల్లో కొంత ఆలస్యం జరిగిందన్నారు. రాష్ట్రంలోనే తొర్రూరును మోడల్ మున్సిపల్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలంతా మరోసారి తనను ఆశీర్వదించాలని కోరారు. తొర్రూరులో ప్రతి ఏటా అంగరంగ వైభవంగా రావణాసుర వధ వేడుకలను నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్, వందేమాతరం ఫౌండేషన్ డైరెక్టర్ రవీంద్ర, ఉత్సవ కల్చరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ప్రతినిధులు ధరావత్ రాజేశ్‌నాయక్, కుర్ర శ్రీనివాస్, బిజ్జాల అనిల్, పొద్దుటూరు గౌరీశంకర్, ధరావత్ జై సింగ్, సంకటాల సోమేశ్వర్, జాటోత్ సురేశ్, నడిగడ్డ శ్రీనివాస్, సురేందర్, మున్సిపల్ కౌన్సిలర్లు, ఉషోదయ ఉత్సవ కమిటీ వేడుకల్లో మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, పట్టణ అధ్యక్షుడు రామిని శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ జలీల్, జలగం శ్రీనివాస్, నిర్వహణ కమిటీ ప్రతినిధులు ముద్దసాని సురేశ్, మాద్దుల పూలమ్మ, పాలిశెట్టి శ్రీనివాస్, మాలిక్, భూపతి, రాములు, జమ్మిపూజలో డాక్టర్ రాజేందర్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, వెంకటేశ్వర్‌రావు, ఆచార్యులు శ్రీకాంతాచార్యులు పాల్గొన్నారు.

# ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

- **భారీగా జనసమీకరణ చేయాలి**
- **కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి**
- **బీఆర్‌ఎస్ పార్టీదే ఘన విజయం**
- **ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్**

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 24 : మానుకోట నియోజకవర్గ పరిధిలో ఈ నెల 27న నిర్వహించనున్న సీఎం కేసీఆర్ ప్రజాఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ఎంపీ, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత కోరారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే శంకర్‌నాయక్ నివాసంలో పార్టీ ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఈ నెల 27న పట్టణ శివారులోని శనిగపురం వద్ద నిర్వహించే ప్రజాఆశీర్వాద సభకు భారీగా జన సమీకరణ చేయాలన్నారు. గూడూరు మండలం నుంచి 15వేలు, కేసముద్ర మండలం నుంచి 15వేలు, ఇనుగుర్తి నుంచి 5వేలు, నెల్లికుదురు నుంచి 15వేలు, మహబూబాబాద్ మండలం నుంచి 40 వేల మంది హాజరయ్యేలా ఏర్పాట్లు చేయాలన్నారు. బహిరంగ సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులతోపాటు బీఆర్‌ఎస్ నాయకులు, వలంటీర్లు ఏర్పాట్లు చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని పేద ప్రజల కోసం సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూర్చారని అన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో మానుకోట జిల్లా అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమన్నారు. ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. మెడికల్ కళాశాల, ఇంజినీరింగ్, ఉద్యాన, నర్సింగ్ కళాశాలల ఏర్పాటుతో జిల్లా ఎడ్యుకేషన్ హబ్‌గా మారిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీయే ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పట్టణంలో జరిగే కేసీఆర్ సభకు జనం వెల్లువలా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్ నాయక్ సతీమణి సీతామహాలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, సీనియర్ నాయకులు పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, రంజిత్ కుమార్, గద్దె రవి, గుండా పోతరాజ, జనార్దన్ పాల్గొన్నారు.

# కేసీఆర్‌తోనే సుస్థిర పాలన

- **ఢిల్లీ గులాంలు తెలంగాణకు అవసరం లేదు**
- **బీఆర్‌ఎస్ పాలనలో రాష్ట్రం అన్నిరంగాల్లో ముందంజ**
- **డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్**
- **మరిపెడకు చెందిన సుమారు 300ల మంది బీఆర్‌ఎస్‌లో చేరిక**



పురుషోత్తమాయగూడెంలో నరేశ్‌రెడ్డితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

మరిపెడ, అక్టోబర్ 24 : డోర్నకల్ నియోజకవర్గ కేంద్రమైన మరిపెడలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. మున్సిపల్ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గంట్ల శ్రీనివాస్‌రెడ్డి, ముదిరెడ్డి వీరారెడ్డి, మచ్చర్ల రాములుతోపాటు 300 మంది కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి మరిపెడలో బీఆర్‌ఎస్‌లో చేరగా, ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే పురుషోత్తమాయగూడెంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేశ్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుకున్నారు. ఈ సందర్భంగా రెడ్యానాయక్ మాట్లాడుతూ.. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఢిల్లీ గులాంలకు స్థానం లేదన్నారు. సీఎం కేసీఆర్ సుభిక్షపాలనలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని, విపక్ష పార్టీల అవసరం ఈ రాష్ట్రానికి లేదన్నారు. సీఎం కేసీఆర్ కేవలం తొమ్మిదేళ్ల కాలంలోనే తెలంగాణను దేశానికి అన్నంపెట్టే అన్నపూర్ణగా మార్చినట్లు తెలిపారు. మత విద్వేషాలు లేకుండా సుస్థిరమైన పాలన అందిస్తున్న సీఎం కేసీఆర్ నాయకత్వం దేశానికి మార్గదర్శకంగా నిలుస్తున్నదన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆదర్శంగా తీసుకుంటుందన్నారు. ఓటుకు నోటు దొంగను వెంటబెట్టుకున్న కాంగ్రెస్ నాయకత్వం రాష్ట్రానికి అవసరం లేదన్నారు. సీఎం కేసీఆర్ పోరాట ఫలితంగానే రాష్ట్రం ఏర్పడిందని స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన హామీలపై ఏనాడు నోరెత్తని కాంగ్రెస్, బీజేపీకి బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం తగదన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, వారికి గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. బీఆర్‌ఎస్ పార్టీకి తెలంగాణలోని 4కోట్ల ప్రజలే బాస్‌లు అని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అస మర్థపాలన కొనసాగుతున్నదని, అందుకు మణిపూర్‌లో జరుగుతున్న ఘటనలే నిదర్శనమన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పోటీ చేసే అభ్యర్థి కరువై, స్థానికేతరులను వెతుక్కుంటున్నట్లు తెలిపారు. 4 దశాబ్దాల రాజకీయ జీవితంలో అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి నియోజకవర్గంలోని గిరిజన తండాలు, మారుమూల పల్లెలకు తారురోడ్డు సౌకర్యం, మెరుగైన వసతులు కల్పించినట్లు తెలిపారు. మరిపెడవాసులకు మెరుగైన వైద్యం కోసం రూ.36కోట్లతో వంద పడకల వైద్యశాల, రూ.60 కోట్లతో మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో ప్రగతిని చూసి బీఆర్‌ఎస్‌కు అండగా నిలువాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, మున్సిపల్ చైర్మన్ సింధూరాకుమారి, వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ చాపల యాదగిరిరెడ్డి, ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ కుడితి మహేందర్‌రెడ్డి, సర్పంచ్ నూకల అభినవ్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పల నాగేశ్వర రావు, అనిరుద్‌రెడ్డి, చింతల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600. NT-320535

**కావలెను**

★మన పట్టణంలో కొత్తగా స్థాపించిన బ్రాంచ్ నందు పనిచేయుటకు ఇంటర్, డిగ్రీ, బి.టెక్, PG చదివిన అభ్యర్థులు కావలెను. వర్క్ ఫ్రం హోం కలదు. సెల్ : 7995675525 NTW-315286

**HMDA అప్రూవ్డ్ ప్లాట్లు**

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438. NT-320354

**SHOP FOR RENT**

★Shop for Rent at R.N.T. Road, Chowrastha, Warangal, Telangana. Shop at Gold Merchant Area. Cell: 8247484904. NT-320420

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565